అధ్యాయము 39

# యాజక వస్త్రముల తయారీ మరియు ప్రత్యక్ష గుడారమును సమర్పించుట

నిర్గమకాండము 39వ అధ్యాయము రెండు భాగములతో కూడినదిగా ఉంది. మొదటి భాగము యాజక వస్త్రముల తయారీని గూర్చి మాట్లాడుతుంది (39:1-31). ఈ వస్త్రములు ఏవంటే ఏఫోదు మరియు రత్నములు (39:1-7), పతకము (39:8-21), చొక్కాయి (39:22-26), మరియు చొక్కాయిలు, పాగాలు, కుళ్లాయిలు, లాగులు మరియు బంగారు భూషణము (39:27-31) అను వివిధ వస్త్రములు. రెండవ భాగము (39:32-43) ప్రత్యక్ష గుడారము యొక్క నిర్మాణమును గూర్చిన వృత్తాంతము మొత్తానికి ఇవి ముగింపు మాటలుగా ఉన్నాయి (35:1-39:43). నిర్మాణపు పని యొక్క ముగింపును, పూర్తియైన నిర్మాణమును మోషేకు సమర్పించుటను, మరియు ఆయన సమ్మతిని (అంటే దేవుని సమ్మతికి సూచనగా) కూడా ఈ రెండవ భాగము ఉద్ఘాటిస్తుంది.

## యాజక వస్త్రముల యొక్క తయారీ (39:1-31)

"యెహోవా మోషేకు ఆజ్ఞాపించినట్లు"గానే యాజక వస్త్రములను తయారు చేసి ఇశ్రాయేలీయులు దేవునికి విధేయులయ్యారు అనే విషయాన్ని ఈ అధ్యాయములోని మొదటి భాగము ఉద్ఘాటిస్తుంది. ఈ మాట ఈ భాగములోని ప్రతియొక్క పేరాకు ఆఖరులో వస్తుంది (39:1, 5, 7, 21, 26, 29, 31). ఈ వస్త్రములను గూర్చి చేయబడిన అసలు నిర్దేశములు 28వ అధ్యాయములో చదవగలము.

నిర్గమకాండము 28 మరియు 39వ అధ్యాయములకు మధ్యనున్న సామీప్య అనుసంధానములు గమనార్హం. వస్త్రములను తయారుచేసే క్రమములో ప్రయోగించబడిన ఆ పదములే తరచుగా మరియు ఖచ్చితముగా నిర్దేశములలో ఇవ్వబడిన పదములను పోలినవిగా ఉన్నాయి (ఉదాహరణకు, 28:17-21ను 39:10-14తో పోల్చి చూడండి.)

| నిర్దేశములు | వస్త్రములు | తయారీ |
|---|---|---|
| 28:6-14 | ఏఫోదు | 39:1-7 |
| 28:15-30 | పతకము | 39:8-21 |
| 28:31-35 | చొక్కాయి | 39:22-26 |
| 28:36-38 | బంగారు భూషణము | 39:30, 31 |
| 28:39-43 | చొక్కాయిలు, పాగా, కుళ్లాయిలు, లాగులు, నడికట్టు | 39:27-29 |

ఇట్లుండగా, యాజక వస్త్రములను గూర్చిన ఈ వివరణ దరిదాపుగా ఒకేరీతిగా ఉన్నప్పటికీ, వీటికి మధ్య కొన్ని ఆసక్తికరమైన వ్యత్యాసములు కూడా ఉన్నాయి. ఒక ప్రధానమైన వ్యత్యాసము ఏమంటే 28వ అధ్యాయములో వివరణలు - అంటే "ఎందుకు" అనే దానికి అక్కడ సమాధానము ఇవ్వబడింది - ఉండగా, ఇదే విషయములు కార్యము యొక్క ముగింపును గూర్చి మాట్లాడే 39వ అధ్యాయములో మాత్రం లేవు. ఈ వివరణలకు అనేకమైన ఉదాహరణలను ఇవ్వచ్చు. (1) అహరోను యొక్క వస్త్రములు "అలంకారమును ఘనతయు కలుగునట్లు" చేయబడినవి (28:2). (2) చేయబడిన దట్టి "న్యాయవిధాన పతకముగా" ఉంది అందులో "ఊరీము తుమ్మీము" అనువాటిని ధరింపవలెను (28:15, 29, 30). (3) యాజకుడు "యెహోవా సన్నిధిని పరిశుద్ధస్థలములోనికి ప్రవేశించునప్పుడు అతడు చావకుండునట్లు దాని ధ్వని వినబడునట్లుగా" ప్రధాన యాజకుని యొక్క వస్త్రములపైన గంటలు ఉండవలెను (28:35). (4) "[యాజకుల] మానమును కప్పుకొనుటకు" మరియు తద్వారా "వారు దోషులై చావకయుండునట్లు" వారికి నార లాగులను కుట్టవలెను (28:42, 43).

ఈ రెండు వాక్యభాగములకు మధ్యనున్న అనుసంధానములు మరియు వ్యత్యాసములు వాటికి కొంత ప్రామాణికతను ఇస్తున్నాయి. ఒకరు కనుగొనగోరినట్లుగానే అవి ఖచ్చితముగా ఉన్నాయి. ఈ రెండు కూడా వ్యత్యాసమైన మరియు పొంతన లేని కథనములు కావు అని వాటి మధ్యనున్న అనుసంధానములు తెలుపుతున్నాయి; అలాగే ఒక కథనములో ఉన్న అవే విషయములను మరో కథనములో కూడా అనుకరించలేదు అని వాటి మధ్యనున్న వ్యాత్యాసములు ధృవీకరిస్తున్నాయి.

కాగా, ఈ రెండు కథనములు ఒకే విధంగా ఉన్నప్పటికీ కూడా, వాటికి వేరు వేరు ఉద్ఘాటనలు ఉన్నాయి. అసలు ఏమి చేయాలో మరియు ఎందుకు చేయాలో అనే విషయాన్ని 28వ అధ్యాయము తెలుపుతుంది; మరియు ఈ వస్త్రముల యొక్క ఆత్మీయమైన ప్రాముఖ్యతకు ఎక్కువ ధ్యాసనిస్తుంది. మునుపటి నిర్దేశకములు విధేయత చూపబడ్డాయి అనియు, మరియు కొన్ని సందర్భములలో అవి అలానే చేయబడినవి అనే విషయాన్ని 39వ అధ్యాయము తెలుపుతుంది. 39వ అధ్యాయములో ఉద్ఘాటన ఎక్కువగా వస్త్రముల యొక్క ప్రాధాన్యత మీదనో లేక వాటిని ధరించిన యాజకుల ప్రాధాన్యత మీదనో కాదు కాని, ఈ వస్త్రములను తయారు చేయుటలో మోషే మరియు ఇశ్రాయేలీయులందరూ కూడా దేవుని నిర్దేశములను

తప్పకుండా పాటించారు అనేదే దీనిలోని ఉద్ఘాటన.

ఈ విభాగమంతటిలో ఇశ్రాయేలీయుల యొక్క విధేయతను గూర్చి తరచుగా కనిపిస్తున్న ఉద్ఘాటన (అధ్యాయములు 35-39) బంగారు దూడ ఘటనలో ఇదే ఇశ్రాయేలీయుల సమూల అవిధేయతకు సరాసరి వ్యతిరేకముగా ఉంది (అధ్యా. 32). చదువరికి ఈ వాక్యము ఏమి చెప్తుందంటే: ఇశ్రాయేలు సమూలంగా మరియు ఘోరంగా పతనమైపోయినప్పటికీ, మరియు దేవుడు వారి దేశమును శిక్షించినప్పటికీ, ప్రజలు తిరిగి వచ్చినందున దేవుడు వారిని క్షమించాడు. ఫలితముగా, వారి పశ్చాత్తాపమునకు ఋజువుగా, దేవుడు వారికి చెప్పిన దానిని తప్పకుండా చేయుట ద్వారా వారు దేవునికి విధేయులయ్యారు.

## ఏఫోదు మరియు రత్నములు (39:1-7)

**1యెహోవా మోషేకు ఆజ్ఞాపించినట్టు పరిశుద్ధస్థలములో అహరోను చేయు సేవనిమిత్తము నీల ధూమ్ర రక్తవర్ణముగల సేవావస్త్రములను అనగా ప్రతిష్ఠిత వస్త్రములను కుట్టిరి. 2మరియు అతడు బంగారుతోను నీల ధూమ్ర రక్తవర్ణములుగల నూలుతోను పేనిన సన్ననారతోను ఏఫోదును చేసెను. 3నీల ధూమ్ర రక్తవర్ణములుగల నూలుతోను సన్ననారతోను చిత్రకారుని పనిగా నేయుటకు బంగారును రేకులుగా కొట్టి అది తీగెలుగా కత్తిరించిరి. 4దానికి కూర్చు భుజఖండములను చేసిరి, దాని రెండు అంచులయందు అవి కూర్చబడెను. 5దానిమీదనున్న దాని విచిత్రమైన దట్టి యేకాండమై దానితో సమమైన పని గలిగి బంగారుతోను నీల ధూమ్ర రక్తవర్ణములుగల పేనిన సన్ననారతోను చేయబడెను; అట్లు యెహోవా మోషేకు ఆజ్ఞాపించెను. 6మరియు బంగారు జవలలో పొదిగిన లేతపచ్చలను సిద్ధపరచిరి. ముద్రలు చెక్కబడునట్లు ఇశ్రాయేలీయుల పేళ్లు వాటిమీద చెక్కబడెను. 7అవి ఇశ్రాయేలీయులకు జ్ఞాపకార్థమైన రత్నములగునట్లు ఏఫోదు భుజములమీద వాటిని ఉంచెను. అట్లు యెహోవా మోషేకు ఆజ్ఞాపించెను.**

**వచనము 1.** ఈ పుస్తకములోని ఇతర కొన్ని విభాగముల వలెనె (40:1, 2, 17 చూడండి), తరువాత చెప్పబోయే సారాంశముతో ఈ అధ్యాయము ప్రారంభమౌతుంది. ఒక విధముగా రచయిత ఏమి చెప్తున్నాదంటే, "తరువాత, వారు యాజకుల వస్త్రములను ఎలా తయారు చేసారో నేను వివరిస్తాను" అని. యాజకులచే **పరిశుద్ధ స్థలములో చేయు సేవనిమిత్తము** ధరించబడే **వస్త్రములు**కును మరియు **అహరోను చేయు సేవనిమిత్తము ప్రతిష్ఠిత వస్త్రములు**కును మధ్య ఒక వ్యత్యాసము కనబడుతుంది.

**యెహోవా మోషేకు ఆజ్ఞాపించినట్టు** ఇశ్రాయేలు ప్రజలు దేవునికి విధేయులై యాజక వస్త్రములను తయారుచేసారు. ఈ మాటలు ఈ భాగములోనే ఏడు సార్లు (39:1, 5, 7, 21, 26, 29, 31) మరియు తరువాతి అధ్యాయములో కూడా ఏడు సార్లు (40:19, 21, 23, 25, 27, 29, 32) పునరావృతమౌతున్నాయి అని R. Alan Cole తెలిపాడు. "దేవుని నిర్దేశములను తప్పకుండ చేయుటలో మోషే యొక్క విశ్వాస్యత (25:9)" కును మరియు "తమ యొక్క అంతర్గత వైఫల్యములకు అతీతముగా తన ప్రజలతోనే ఎల్లప్పుడును ఉండే దేవుని యొక్క విశ్వాస్యత"కును ఈ ఆలోచనపూర్వక

పునరావృతములు సూచిస్తున్నాయి అని ఆయన వివరించాడు."[1]

**వచనములు 2-5.** మొదటిగా, **ఏఫోదును కుట్టిరి.** "వారు" వస్త్రములను కుట్టిరి అని 1వ వచనము చెప్తుండగా, 2వ వచనము మాత్రము **అతడు** ఏఫోదును చేసెను అని చెప్తుంది. 39:1-31లో, వస్త్రములను తయారుచేసిన వారిని సంబోధించి చెప్పబడే సర్వనామములు "వారు" (39:1, 3, 4, 6, 9, 10, 15, 16, 17, 18, 19, 20, 21, 24, 25, 27, 30, 31) మరియు "అతడు" (39:2, 7, 8, 22) అను పదములకు మధ్య వైకల్పికముగా ఉన్నట్లుగా తెలుస్తుంది. "అతడు" అంటే బెసలేలు మరియు "వారు" అనగా ప్రత్యక్ష గుడారము యొక్క పనులను చేసిన కళాకారులు.[2]

28వ అధ్యాయములో కనబడే దానికన్నా ఎక్కువగా ఇవ్వబడిన అదనపు సమాచారము ఏమనగా, ఏఫోదు కొరకు బంగారం ఎలా పనిచేయునో వివరించబడింది: **నీల ధూమ్ర రక్తవర్ణములుగల నూలుతోను సన్ననారతోను చిత్రకారుని పనిగా నేయుటకు బంగారును రేకులుగా కొట్టి అది తీగెలుగా కత్తిరించిరి** (39:3). యాజక వస్త్రాలు అందమైనవిగానూ, ప్రయోజనాత్మకమైనవి, ఆత్మీయంగా సూచించేవిగానూ చేయబడినాయి (28:2). (28:6 పైనున్న వ్యాఖ్యలు చూడండి.)

**వచనములు 6, 7. తరువాత, బంగారు జవలలో పొదిగిన లేతపచ్చలను** వారు చేసిరని కథనము తెలుపుచున్నది. ఈ రెండు పలకల మీద ఒక్కొక్క దానిమీద ఆరు పేర్లు చొప్పున ఇశ్రాయేలు యొక్క [పన్నెండు] మంది కుమారుల పేర్లు చెక్కబడినవి (28:10). అంతేకాక, ఆ పలకలు ఏఫోదు యొక్క భుజములపై ఉంచబడినవి. ప్రధాన యాజకుడు తన అధికార విధుల్లో ఏఫోదును ధరించినప్పుడు, ఈ రాళ్లు జ్ఞాపకార్థరాళ్లుగా పనిచేసేవి, ఇశ్రాయేలు ప్రజలందరికి ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు సూచిస్తున్నాయి. (28:7-14 పైనున్న వ్యాఖ్యలు చూడుడి.)

## పతకము (39:8-21)

**[8]మరియు అతడు ఏఫోదుపనివలె బంగారుతోను నీల ధూమ్ర రక్తవర్ణములుగల**
**పంక్తులతోను సన్ననారతోను చిత్రకారునిపనిగా పతకమును చేసెను. [9]అది చచ్చౌకముగా**
**నుండెను. ఆ పతకమును మడతగా చేసిరి. అది మడవబడినదై జేనెడు పొడుగు జేనెడు**
**వెడల్పు గలది. [10]వారు దానిలో నాలుగు పంక్తుల రత్నములను పొదిగిరి. మాణిక్య**
**గోమేధిక మరకతములుగల పంక్తి మొదటిది; [11]పద్మరాగ నీల సూర్యకాంత మణులుగల**
**పంక్తి రెండవది; [12]గారుత్మతకము యష్మురాయి ఇంద్రనీలమునుగల పంక్తి మూడవది;**
**[13]రక్తవర్ణపురాయి సులిమానిరాయి సూర్యకాంతమును గల పంక్తి నాలుగవది; వాటివాటి**
**పంక్తులలో అవి బంగారు జవలలో పొదిగింపబడెను. [14]ఆ రత్నములు ఇశ్రాయేలీయుల**
**పేళ్ల చొప్పున, పండ్రెండు ముద్రలవలె చెక్కబడిన వారి పేళ్ల చొప్పున, పండ్రెండు గోత్రముల**
**పేళ్లు ఒక్కొక్కదానిమీద ఒక్కొక్క పేరు చేక్కబడెను. [15]మరియు వారు ఆ పతకమునకు**
**మేలిమి బంగారుతో అల్లికపనియైన గొలుసులు చేసిరి. [16]వారు రెండు బంగారు జవలు**
**రెండు బంగారు ఉంగరములను చేసి ఆ రెండు ఉంగరములను పతకపు రెండు కొనలను**
**ఉంచి [17]అల్లబడిన ఆ రెండు బంగారు గొలుసులను పతకపు కొనలనున్న రెండు**

**ఉంగరములలో వేసి [18]అల్లబడిన ఆ రెండు గొలుసుల కొనలను ఆ రెండు జవలకు**
**తగిలించి ఏఫోదు భుజఖండములమీద దాని యెదుట ఉంచిరి. [19]మరియు వారు రెండు**
**బంగారు ఉంగరములను చేసి ఏఫోదు నెదుటనున్న పతకపు లోపలి అంచున దాని రెండు**
**కొనలకు వాటిని వేసిరి. [20]మరియు రెండు బంగారు ఉంగరములను చేసి ఏఫోదు**
**విచిత్రమైన నడికట్టునకు పైగా దాని రెండవ కూర్పు నొద్దనున్న దాని యెదుటి ప్రక్కను,**
**ఏఫోదు రెండు భుజఖండములకు దిగువను వాటిని వేసిరి. [21]ఆ పతకము ఏఫోదు**
**విచిత్రమైన దట్టికిపైగా నుండునట్లును అది ఏఫోదునుండి విడిపోకుండునట్లును ఆ**
**పతకమును దాని ఉంగరములకును ఏఫోదు ఉంగరములకును నీలిసూత్రముతో కట్టిరి.**
**అట్లు యెహోవా మోషేకు ఆజ్ఞాపించెను.**




**పతకము యొక్క నకలు (తిమ్నా పార్కు, ఇశ్రాయేలు)**

**వచనములు 8-21.** 28వ అధ్యాయములో పతకము యొక్క సూచనలకు మరింత స్థలము ఇవ్వబడినట్లుగా, యాజకుల యొక్క వేషధారణలో ఏ ఇతర అంశము కన్నా **పతకము** యొక్క తయారీ యొక్క వర్ణన ఎక్కువ స్థలమును ఆక్రమించింది. వేరుగా చేయబడినప్పటికీ, **ఏఫోదునకు** పతకము జత చేయబడింది, అందువలన, ముఖ్యంగా అది ఏఫోదులో ఒక భాగము. ప్రతీ **వరుసలో** మూడు రాళ్లతో ఉన్న, **నాలుగు పంక్తుల** రత్నముల **రాళ్లు** అనునది పతకము యొక్క అత్యంత స్పష్టమైన లక్షణము. ఈ పన్నెండు రాళ్లు **ఇశ్రాయేలు యొక్క కుమారుల పేర్లకు** అనుగుణంగా ఉన్నాయి; ప్రతీ రాతి మీద ఆ కుమారుల యొక్క పేర్లు చెక్కబడినవి. **పన్నెండు గోత్రాల** - మొత్తం ప్రజల యొక్క ప్రధాన యాజకుని ప్రాతినిధ్యం అనునది - రెండు విధాలుగా సూచించబడింది:

ఏఫోదు పైనున్న లేతపచ్చ రాళ్లు మరియు పతకముపైనున్న పన్నెండు రాళ్లు. (28:15-30 పైనున్న వ్యాఖ్యలు చూడుడి.)

పతకములో "ఊరీము మరియు తుమ్మీము" ఉంచవలెను (28:30) అను వివరణ ఇక్కడ చెప్పబడలేదు. అవి ఇప్పటికే ఉన్నట్లైతే, వాటి తయారిని గూర్చి పేర్కొననవసరం లేదు.

## నిలువటంగీ (39:22-26)

**[22]మరియు అతడు ఏఫోదు చొక్కాయి కేవలము నీలి నూలుతో అల్లికపనిగా చేసెను. ఆ చొక్కాయి మధ్యనున్న రంధ్రము కవచరంధ్రమువలె నుండెను. [23]అది చినగకుండునట్లు దాని రంధ్రమునకు చుట్టు ఒక గోటు ఉండెను. [24]మరియు వారు చొక్కాయి అంచులమీద నీల ధూమ్ర రక్తవర్ణములుగల పేనిన నూలుతో దానిమ్మపండ్లను చేసిరి. [25]మరియు వారు మేలిమి బంగారుతో గంటలను చేసి ఆ దానిమ్మపండ్ల మధ్యను, అనగా ఆ చొక్కాయి అంచులమీద చుట్టునున్న దానిమ్మపండ్ల మధ్యను ఆ గంటలను పెట్టిరి. [26]యెహోవా మోషేకు ఆజ్ఞాపించినట్లు సేవచేయుటకు ఒక్కొక్క గంటను ఒక్కొక్క దానిమ్మపండును ఆ చొక్కాయి అంచులమీద చుట్టు ఉంచిరి.**

**వచనములు 22-26.** 28:31లో ప్రధాన యజకుని వస్త్రాన్ని **ఏఫోదు నిలువటంగీ** అందురు మరియు ఏఫోదు తన వస్త్రంలో ముఖ్యమైన భాగముగా 39:22 సూచిస్తుంది. ఈ ఏఫోదు, వేరే వాటికన్నా ఎక్కువగా, ఇతర యాజకులను మరియు ఆరాధికుల నుండి ప్రధాన యాజకుని వేరు చేస్తుంది.

ఈ వస్త్రం ఏఫోదు క్రింద ధరించే ఒక సాధా **నీలం** వస్త్రం. దాని గూర్చి అతి సాధారణమైన విషయం ఏమనగా **దానిమ్మపండ్లు** చొక్కాయి అంచులలోకి చాలా మట్టుకు అల్లిరి, మరియు ఆ అంచునకు **గంటలు** జత చేసిరి (28:31-35 పైనున్న వ్యాఖ్యలు చూడుడి.)

## చొక్కాయిలు, పాగాలు, కుళ్లాయిలు, లాగులు, నడికట్టులు మరియు బంగారు కిరీటము (39:27-31)

**[27-29]మరియు యెహోవా మోషేకు ఆజ్ఞాపించినట్లు వారు అహరోనుకును అతని కుమారులకును నేతపనియైన సన్నునార చొక్కాయిలను సన్నునార పాగాను అందమైన సన్నునార కుళ్లాయిలను పేనిన సన్నునార లాగులను నీల ధూమ్ర రక్తవర్ణములుగల పేనిన సన్నునారతో బుటాపనియైన నడికట్టును చేసిరి. [30]మరియు యెహోవా మోషేకు ఆజ్ఞాపించినట్లు వారు మేలిమి బంగారుతో పరిశుద్ధకిరీట భూషణము చేసి చెక్కిన ముద్రవలె దానిమీద - యెహోవా పరిశుద్ధుడు అను వ్రాత వ్రాసిరి. [31]యెహోవా మోషేకు ఆజ్ఞాపించినట్లు పాగాకు మీదుగా కట్టినట్లు దానికి నీలి సూత్రమును కట్టిరి.**

**వచనములు 27-29.** ఈ విభాగం ఇతర యాజకుల వస్త్రాల తయారీ యొక్క

వివరణను కొనసాగిస్తుంది. అహరోను మరియు అతని కుమారులందరూ **చొక్కాలు**, **సన్నపునార కుళ్లాయిలు**, **మరియు నడికట్టు**[లను] ధరించిరి. ఈ ప్రత్యేక వస్త్రాలు మిగిలిన ఇశ్రాయేలీయుల నుండి యాజకులను వేరుపరచాయి. అయితే, అహరోను మాత్రమే **తల పాగాను** ధరించగా, అతని కుమారులు **అలంకరించబడిన టోపీలు** ధరించిరి. (28:39-43 పైనున్న వ్యాఖ్యలు చూడుడి.)



**ప్రధాన యాజకుని యొక్క దుస్తుల నకలు (తిమ్నా పార్కు, ఇశ్రాయేలు)**

**వచనములు 30, 31.** బంగారు **పళ్లెము** లేదా **కిరీటము** యొక్క తయారీతో వివరణ ముగుస్తుంది. 28వ అధ్యాయములోని సూచనలలో, చొక్కాయిలు, పాగాలు, కుళ్లాయిలు, లాగులు, నడికట్టు తరువాత ఈ రేకు గూర్చి చెప్పబడింది (28:36-38). ఆ బంగారు రేకుపై **యెహోవా పరిశుద్ధుడు** అని చెక్కబడియున్నది మరియు అది ప్రధాన యాజకుని యొక్క **పాగాకు** జత చేయబడినది. ప్రధాన యాజకుడు "పరిశుద్ధుడు" అని ఆ రేకు ప్రకటిస్తుంది. John I. Durham ప్రకారము, ఈ శిలాశాసనం "నిజానికి 'అహరోను' మరియు అతని వారసులను మాత్రమే ముఖ్యంగా సూచించుట లేదు . . . అది 'యెహోవా కొరకు ఏర్పాటు చేయబడిన' ఇశ్రాయేలు."[3] అహరోను మరియు ఆయనను వెంబడించిన ప్రధాన యాజకులు దేవుని సన్నిధిలో ప్రతిష్ఠించబడిన వస్త్రములు వారు ధరించినప్పుడు ఇశ్రాయేలునకు ప్రాతినిధ్యం వహించారు. (28:36-38 పైనున్న వ్యాఖ్యలు చూడండి.)

వాటి వివరణకు ఎక్కువ స్థలము ఇచ్చెను అను వాస్తవము నుండి యాజకుని

వస్త్రాల యొక్క ప్రాముఖ్యత స్పష్టమైనది. నిస్సందేహముగా, వస్త్రాల యొక్క వేర్వేరు భాగాలు కూడా ప్రతీకాత్మక ప్రాముఖ్యతను కలిగియున్నవి. ఏదేమైనా, ఉద్దేశించిన ప్రతీకలను గూర్చిన కొద్ది సమాచారం లేఖనభాగం అందిస్తుంది. దేవునిచే రూపొందించబడిన ఈ వస్త్రాలు యెహోవా యొక్క సేవ కొరకు యాజకులను వేరుపరచును.

## ప్రత్యక్షపు గుడారము యొక్క ప్రదర్శన (39:32-43)

**32ప్రత్యక్షపు గుడారపు మందిరము యొక్క పని యావత్తును సంపూర్తి చేయబడెను. యెహోవా మోషేకు ఆజ్ఞాపించిన ప్రకారముగానే ఇశ్రాయేలీయులు చేసిరి. 33అప్పుడు వారు మందిరమును గుడారమును దాని ఉపకరణములన్నిటిని దాని కొలుకులను, పలకలను, కమ్ములను, స్తంభములను, దిమ్మలను, 34ఎరుపురంగు వేసిన పొట్టేళ్ల తోళ్ల పైకప్పును, సముద్రవత్సల తోళ్ల పైకప్పును, కప్పు తెరను, 35సాక్ష్యపు మందసమును దాని మోత కర్రలను, కరుణాపీఠమును, 36బల్లను, దాని ఉపకరణములన్నిటిని, సముఖపు రొట్టెలను, 37పవిత్రమైన దీపవృక్షమును, సవరించు దాని ప్రదీపములను, అనగా దాని ప్రదీపముల వరుసను దాని ఉపకరణములన్నిటిని దీపముకొరకు తైలమును 38బంగారు వేదికను అభిషేక తైలమును పరిమళ ధూప ద్రవ్యములను శాలాద్వారమునకు తెరను 39ఇత్తడి బలిపీఠమును దానికుండు ఇత్తడి జల్లెడను దాని మోతకర్రలను దాని ఉపకరణములన్నిటిని, గంగాళమును దాని పీటను 40ఆవరణపు తెరలు దాని స్తంభములను దాని దిమ్మలను ఆవరణద్వారమునకు తెరను దాని త్రాళ్లను దాని మేకులను ప్రత్యక్షపు గుడారములో మందిర సేవకొరకైన ఉపకరణములన్నిటిని, పరుశుద్ధస్థలములోని 41యాజక సేవార్థమైన వస్త్రములను, అనగా యాజకుడైన అహరోనుకు పరిశుద్ధ వస్త్రములను అతని కుమారులకు వస్త్రములను మోషే యొద్దకు తీసికొని వచ్చిరి. 42యెహోవా మోషేకు ఆజ్ఞాపించినట్లు ఇశ్రాయేలీయులు ఆ పని అంతయు చేసిరి. 43మోషే ఆ పని అంతయు చూచినప్పుడు యెహోవా ఆజ్ఞాపించినట్లు వారు దానిని చేసియుండిరి; ఆలాగుననే చేసియుండిరి గనుక మోషే వారిని దీవించెను.**

**వచనము 32. ప్రత్యక్షపు గుడారము యొక్క** వారి పనిని **ఇశ్రాయేలీయులు** సంపూర్తి చేసిరి**!** ఈ వచనం 39వ అధ్యాయానికి తగిన ముగింపును ఇస్తుంది. నిర్గమకాండము 35-39లో కనబడే గుడారపు నిర్మాణం యొక్క మొత్తం కథకు ముగింపుగా ఇది పనిచేయును. నిర్గమకాండము 25-31లో దేవుడు సూచనలను ఇచ్చెను. ఆ సూచనలన్నీ నిర్వహించబడినాయి. **యెహోవా మోషకు ఆజ్ఞాపించిన ప్రకారముగా వారు చేసిరి** అని లేఖనభాగము తెలుపుతుంది. ఈ వ్యక్తీకరణలో, అధ్యాయంలో మునుపటి భాగంలో "ఉన్నదాని వలె" "అన్నిటి ప్రకారము" పూర్తి చేయబడినవి. ఈ విభాగాన్ని వివరించుటకు ఈ భాష పనిచేస్తుంది (39:32, 42, 43).

**వచనములు 33-41. వారు ప్రత్యక్షపు గుడారమును మోషే** వద్దకు తీసుకువచ్చెను అను వాస్తవము ప్రత్యక్షపు గుడారము యొక్క భాగాలు వేరుగా చేయబడినవి అనుదానిని సూచిస్తుంది; అంతా నిర్మించిన తరువాత అవి జత చేయబడినవి. (40వ

అధ్యాయము వివిధ భాగాల యొక్క సమావేశమును గూర్చి తెలుపుతుంది.) వారు తన ఆమోదం కొరకు ప్రత్యక్షపు గుడారమును మరియు దాని ఉపకరణములను మోషే వద్దకు తెచ్చిరి. మోషే దేవుని యొక్క ప్రతినిధి కాబట్టి, వారు దేవుని ఆమోదాన్ని కూడా కోరుతున్నారు.

33 నుండి 41 వరకు ఉన్న వచనాలు యెహోవా యొక్క "చేయవలసిన" జాబితాలో ఉన్న ప్రతిదీ పూర్తి చేయబడినవి అని నిరూపించేందుకు ఒక చేక్లిస్ట్ లేదా జాబితా వలె పని చేస్తుంది. వాక్యభాగము దానియొక్క పనితీరుకు బాగా పనిచేస్తుంది. యెహోవా వారిని చేయమని అడిగిన *ప్రతిదానిని* ఇశ్రాయేలు చేసింది అనుదానిని అది వక్కాణిస్తుంది.

| **కట్టబడియున్న ప్రత్యక్షపు గుడారపు భాగముల యొక్క మూడు జాబితాలు**[4] | | | |
|---|---|---|---|
| *ప్రత్యక్ష గుడారము యొక్క భాగాలు* | *నిర్మించుటకు పిలుపునిచ్చుట* | *నిర్మాణము యొక్క వివరణ* | *మోషేకు ప్రదర్శించుట* |
| గుడారము | 35:11 | 36:8-34 | 39:33, 34 |
| లోపలి తెర | 35:12 | 36:35, 36 | 39:34 |
| మందసము మరియు కరుణా పీఠము | 35:12 | 37:1-9 | 39:35 |
| సముఖపు రొట్టెల బల్ల | 35:13 | 37:10-16 | 39:36 |
| దీపవృక్షము | 35:14 | 37:17-24 | 39:37 |
| ధూపవేదిక | 35:15 | 37:25-29 | 39:38 |
| బయట తెర (తెర) | 35:15 | 36:37, 38 | 39:38 |
| ఇత్తడి బలిపీఠం | 35:16 | 38:1-7 | 39:39 |
| గంగాళము (తొట్టె) | 35:16 | 38:8 | 39:39 |
| ఆవరణము | 35:17, 18 | 38:9-20 | 39:40 |
| యాజక వస్త్రాలు | 35:19 | 39:1-31 | 39:41 |

**వచనములు 42, 43.** ఇంతకుముందు జాబితాలో సూచించిన వాటిని ఈ వచనాలు స్పష్టము చేస్తున్నాయి: ప్రత్యక్షపు గుడారము యొక్క నిర్మాణములో **యెహోవా** చేయాలని కోరిన **వాటన్నింటిని ఇశ్రాయేలు** చేసినది. మోషే పూర్తి చేయబడిన పనిని చూసి, దానిని - కొండ మీద ఆయనకు ఏమి "చూపబడినదో" దానితో కలిపి (25:40) - ప్రభువు యొక్క బ్లూప్రింట్ తో పోల్చెను - మరియు దానిని ఆమోదించెను.

పనిచేసిన వారిని దీవించుట ద్వారా మోషే తన యొక్క ఆమోదమును చూపెను. ఒకరిని "దీవించుట" అనునది ఆమెను లేదా అతనిని పొగడుట లేదా అభినందించుట లేదా ఒక వ్యక్తిని నమస్కరించుట అని అర్థము. దేవుని యొక్క ప్రతినిధిగా, అతడు వారి

పనులలో బాగా ఆనందించుటచే, ప్రజలు పనిని సంపూర్తిచేసినందున మోషే వారిని పొగిడెను. "మోషే పరిశీలించి ఆ పనిని ఆమోదించెను; తన కృతజ్ఞతా భావాన్ని వ్యక్తం చేయుటకు వారిని దీవించుట ద్వారా ఆయన ప్రజలకు ప్రతిఫలమిచ్చెను" అని W. H. Gispen వ్రాసెను.[5]

**మోషే వారిని దీవించెను** అను వ్యక్తీకరణ ఆదికాండము 1:22, 28; 2:3లో ఉన్నదానికి: సృష్టిలో అంతా ముగించబడినప్పుడు, "దేవుడు వాటిని దీవించెను" స్మృతిగా ఉన్నదని వ్యాఖ్యానికులు తెలిపారు. ఇశ్రాయేలు చేసినది క్రొత్త సృష్టి వలెనున్నది.[6] ఈ "క్రొత్త సృష్టి" పూర్తగుటతో ఇశ్రాయేలీయులు వారి చరిత్రలో ఒక క్రొత్త యుగాన్ని ప్రారంభించుటకు సిద్ధముగా ఉన్నారు; ప్రత్యక్షపు గుడారమును ఏర్పాటు చేయుట మరియు ప్రతిష్ఠించుట అనునది మిగిలియున్నది (అధ్యా. 40).

## అన్వయము

### "నమూనా ప్రకారము" (అధ్యా. 39)

నిర్గమాకాండము 25:8, 9లో "నమూనా ప్రకారము" ప్రత్యక్షపు గుడారమును తయారుచేయమని దేవుడు మోషేతో చెప్పెను. స్పష్టంగా, దేవుడు మోషేకు మౌఖిక సూచనలతో పాటుగా, ఆయన ఒక చిత్రాన్ని, ఒక దర్శనాన్ని, ఒక దృశ్య ప్రాతినిధ్యాన్ని లేదా ప్రత్యక్షపు గుడారము యొక్క నమూనాను చూపించాడు. అప్పుడు ఆ "నమూనా" ప్రాకారము దానిని చేయమని మోషేతో చెప్పాడు (24:40; హెబ్రీ. 8:5 చూడండి). హెబ్రీ పత్రిక రచయిత ఈ సంఘటనను గూర్చి ప్రస్తావిస్తూ, భూమిపై ప్రత్యక్షపు గుడారమునకు నమూనాగా పనిచేసిన "పరలోకపు" రూపము ఉందని అతడు సూచించాడు. ఆ పరలోకపు నమూనా, ప్రస్తుత వ్యవస్థ, క్రైస్తవ వ్యవస్థ అని, హెబ్రీ పత్రిక చెప్తుంది.

ఈ పాఠములో మనము రెండు విషయాలపై దృష్టి పెట్టాలనుకుంటున్నాము: (1) మోషే మరియు ఇశ్రాయేలీయులు ప్రత్యక్షపు గుడారము నిర్మించడములో దేవుని సూచనలను అనుసరించడము చాలా ప్రాముఖ్యం. (2) అది చేయడం వారికి ప్రాముఖ్యమైనదైతే, నేడు దేవుని "ప్రత్యక్షపు గుడారము," సంఘమును నిర్మించడంలో దేవుని సూచనలను అనుసరించడం మనకు ప్రాముఖ్యం.

*ఇశ్రాయేలీయులు ప్రత్యక్షపు గుడారము నిర్మించడంలో దేవుని "విధానాన్ని" అనుసరించాలి.* ఇశ్రాయేలీయులు దేవుని సూచనలను అనుసరించడం ప్రాముఖ్యమని మనకు తెలుసు, ఎందుకంటే దేవుడు అలా చేయమని చెప్పెను (25:8, 9; 19:5, 6; 25:40; 31:11; అపొ. 7:44 చూడండి). మరొకటి, దేవుడు విశదీకృతమైన సూచనలు ఇచ్చాడు, ఆయన వారికి దయచేసిన సూచనలను అన్నింటిని వారు అనుసరించాలని ఉద్దేశించెను. ఇంకా, వాస్తవానికి, ఇశ్రాయేలీయులు అలా చేసారు గనుక, ఇశ్రాయేలీయులు అక్షరము పొల్లు తప్పకుండా దేవుని సూచనలను అనుసరించడం ప్రాముఖ్యమని స్పష్టమౌతుంది (39:1, 5, 7, 21, 26, 29, 31, 32, 42, 43). స్పష్టంగా, ప్రత్యక్షపు గుడారము కొరకు సూచనలు ఇచ్చుటలో ఆయన చెప్పినదే

దేవుడు ఉద్దేశించెను అని ఇశ్రాయేలీయులు భావించారు, కాబట్టి వారు ఆ సూచనలను జాగ్రత్తగా అనుసరించారు. అంతే గాక, వారి యొక్క విధేయతకు దేవుడు సంతోషించాడని మనకు తెలుసు, ఎందుకంటే ఆయన "నమూనా ప్రకారము" వారు నిర్మించిన ప్రత్యక్షపు గుడారములోనికి ప్రవేశించట ద్వారా వారి ప్రయత్నాలను ఆశీర్వదించెను (నిర్గమ. 40).

*నేడు మనం దేవుని "విధానాన్ని" అనుసరించాలి.* క్రీస్తు మరియు ఆయన యొక్క అపొస్తలుల ద్వారా దేవుని సందేశము ఈ చివరి దినాలలో మానవ జాతిని నడిపించడానికి ఉద్దేశించబడినది అని క్రొత్త నిబంధన బోధిస్తుంది (మత్తయి 24:35; 28:18-20; యోహాను 16:13; గలతీ. 1:8, 9; 2 తిమోతి 3:16, 17; యూదా 3). దేవుడు ఇశ్రాయేలీయులకు ఒక "విధానము" ఇచ్చినట్టే క్రీస్తును అనుసరించాలని కోరుకొనే వారికి ఒక "విధానమును" దేవుడు ఇచ్చాడు. అంతేగాక, ఆయన ఇశ్రాయేలీయుల విధేయతను కోరుకున్నట్లే, మనము వాటిని అనుసరించాలని, ఆయన ఆజ్ఞలకు విధేయత చూపాలని ఆయన కోరుకుంటున్నాడు (మత్తయి 7:21-24). ఆ సందేశము యొక్క కొనసాగింపు సంఘములో జరుగుతుంది, రక్షించబడినవారు దానిలో చేర్చబడ్డారు (అపొ. 2:47). ఆ సంఘము క్రీస్తుచే నిర్మించబడింది మరియు క్రీస్తుచే రక్షింపబడింది (మత్తయి 16:18, 19; ఎఫేసీ. 5:23-25); క్రీస్తే ఆ సంఘమునకు శిరస్సు (కొలస్సీ. 1:18). ప్రకటించబడిన సువార్త మూలంగా సంఘములు స్థాపించబడినప్పుడు, వారు ప్రేరేపణ గల మనుష్యుల ద్వారా మార్గనిర్దేశం పొందేవారు (ఎఫేసీ. 2:19, 20; 3:5). ఈ విధముగా, దేవుడు వారికి దయచేసిన "నమూనా" ప్రకారము వారు "నిర్మించబడ్డారు." వాటిలో ఏ సంఘము పరిపూర్ణమైనది కాదు; అపొస్తలులు మరియు ఇతర ప్రేరేపిత క్రొత్త నిబంధన రచయితల ద్వారా దేవుడు దయచేసిన పద్ధతిలో వారు తీర్పు తీర్చబడ్డారు.

ఆదిమ సంఘములు దేవుని యొక్క విధానము ప్రకారము స్థాపించబడి మరియు తీర్పు తీర్చబడినవి గనుక, నేటి క్రైస్తవులు సంఘములు స్థాపించునప్పుడు లేదా నిర్మించునప్పుడు అదే విధానమును పాటించబద్ధులైయున్నారు. వారు ప్రకటించిన సువార్తనే మనం ప్రకటించాలి మరియు ఆ దినాల్లో ప్రజలు రక్షణ పొందుటకు ఏమి అవసరమైనదో అదే నేడు కూడా ప్రజలకు అవసరము. మనము అదే ప్రామాణిక అధికారాన్ని గుర్తించాలి - అదేమనగా క్రొత్త నిబంధనలో కనిపించే క్రీస్తు యొక్క అధికారము. మన సంఘాలలో, క్రొత్త నిబంధనలో కనిపించే అదేవిధమైన ఆరాధనను మరియు వ్యవస్థను మనము కలిగి ఉండాలి. మొదటి శతాబ్దంలోని విశ్వాసులకు అవసరమైన అవే క్రైస్తవ జీవన ప్రమాణాలు మనకూ అవసరమైయున్నవి. ఆ క్రొత్త నిబంధన విధానాన్ని అనుసరించుట అంటే, వాస్తవానికి, పునరుద్ధరణ ఉద్యమంలో పాల్గొన్నవారు చేయాలని ప్రయత్నిస్తున్నది మరియు మేము ఇతరులందరూ చేయాలని కోరుకుంటున్నది.

కొన్నిసార్లు ప్రజలు వారు "విధాన వేదాంతము" అని పిలచే, దానిని వారు వ్యతిరేకిస్తారు. వారు ఇలా అనవచ్చు (1) "క్రొత్తనిబంధనను అనుసరించలేదని దేవుడు ప్రజలను శిక్షించడు." *మా సమాధానము:* ఆయన విధానమును అనుసరించలేదని దేవుడు ప్రజలను శిక్షించినట్లయితే (లేవీయ. 10:1, 2 చూడండి), నేడు ఆయన

ఎందుకు అలా చేయడు? ఆయన అదే దేవుడు మరియు ఆయన అప్పుడు కోరినట్టే నేడు ఆయనకు విధేయత అవసరమైయున్నది. (2) "మొదటి శతాబ్దపు సంఘములు ఒకదానికొకటి బిన్నంగా ఉనవి గనుక క్రొత్తనిబంధనలో స్పష్టమైన విధానము ఏమీ లేదు." *మా సమాధానము:* వారు కొన్ని విషయాలలో ఒకరితో ఒకరు భిన్నంగా ఉండవచ్చు - సమర్థనీయ విషయాలలో - కానీ వారందరూ ఇతర విషయాలలో ఒకేలా ఉంటారు - ఆవశ్యకతల విషయంలో. దేవుని మనసులో ఒక విధానము ఉంది, సంఘములన్నియు ఒకే ప్రమాణముచే తీర్పు తీర్చబడతాయి కాబట్టి అది ప్రేరేపితమైన మనుష్యులకు తెలియజేయబడింది. (3) "తప్పనిసరిగా, దేవుడు వివరాలను గూర్చి పట్టించుకోడు, మనము ప్రధానమైన విషయాలలో తప్పు చేస్తే మాత్రమే ఆయన మనలను శిక్షిస్తాడు." *మా సమాధానము:* బహుశా, కానీ ఏ విషయం దేవునికి "ప్రధానమైనది" మరియు ఏది కాదు అనునది ఎవరూ నిర్ణయిస్తారు? మనము "చిన్నవి" అని పిలిచే కొన్ని విషయాలు దేవుడు "ప్రధానమైనవిగా" పరిగణించి, వాటిని బట్టి ప్రజలను ఆయన శిక్షించెను అని నిర్గమాకాండము ఉదాహరిస్తుంది.

*ముగింపు.* "సమస్తమును నమూనా ప్రకారము చేయమని" దేవుడు మోషేకు మరియు ఇశ్రాయేలీయులకు చెప్పెను. నేడు మనమూ ఆ సూత్రాన్నే అనుసరించాలి. క్రైస్తవులగుటకు మరియు ఆరాధించడానికి మరియు క్రైస్తవులుగా జీవించడానికి క్రొత్తనిబంధన ప్రజలు ఏమి చేసారో అలా మనము చేస్తే, అప్పుడు వారివలె మనము క్రైస్తవులుగా ఉంటాము; మరియు మనము దేవుని సంతోషపరచగలము.

### మనము తిరిగి రాగలము (39:1)

కొంతకాలం క్రితం టీవీలోని ఒక ప్రకటన నేను చూసాను. దానిలో ఒక పాత వస్తువును విడచి క్రొత్త వస్తువును ఉపయోగించి దానిని తక్కువదిగా గమనించి పాత వస్తువును మరలా ఉపయోగించాలని నిర్ణయించుకున్న కొంతమంది ప్రజలు "నేను తిరిగివచ్చాను" అని చెబుతారు. నిర్గమాకాండము 39:1లో, ఇశ్రాయేలీయులు "తిరిగి వచ్చారు" అని నేర్చుకుంటాం. ఇశ్రాయేలీయులు పూర్తిగా, భయంకరముగా పడిపోయినప్పటికీ, దేవుడు వారిని శిక్షించిప్పటికీ, ప్రజలు తిరిగి వచ్చారు మరియు దేవుడు వారిని క్షమించాడు. అప్పుడు ప్రజలు, వారి పశ్చాత్తాపమునకు సాక్ష్యముగా, ఆయన వారికి చెప్పినది కచ్చితముగా చేయుట ద్వారా దేవునికి విధేయత చూపారు. ఇశ్రాయేలీయులు తిరిగి వచ్చినట్లే, మనము కూడా చేయగలము. మనము ఎంతటి పాపము చేసిన వారమైనా, మనం ఎంతటి తప్పులు చేసిన వారమైనా, మనము తిరిగి రాగలము మరియు పూర్తిగా దేవునికి విధేయులుగా ఉండగలము. దేవుడు ఇశ్రాయేలీయులను తిరిగి స్వీకరిస్తే, యేసు పేతురుని స్వీకరించినట్లైతే, సంఘమును బాధించే సౌలును క్రీస్తు ఉపయోగించుకోగలిగితే, దేవుడు మనలను తిరిగి స్వీకరిస్తాడు. అప్పుడు, ఇశ్రాయేలీయుల వలె మనము "ప్రభువు ఆజ్ఞాపించినట్లు" చేయగలము.

### ప్రతినిధుల ద్వారా నాయకత్వం (39:33)

వాస్తవానికి "వారు మోషే యొద్దకు ప్రత్యక్ష గుడారమును తెచ్చిరి" అనునది మోషే వ్యాక్తిగాతంగా పనిని పర్యావేక్షించలేదు అని సూచిస్తుంది; ప్రతి మేకు సరైన స్థానంలో కొట్టబడుతుందా, ప్రతి బోర్డు సరైన నిడివి కలిగి ఉందా, ప్రతి కుట్టు నేరుగా ఉందా అని నిర్ధారించడానికి అతడు పనివారి భుజాలపై చూడటం లేదు. ఈ పని నిపుణులైన పనివారిచే పర్యావేక్షించబడింది. పని పూర్తయిన తరువాత మాత్రమే ఉత్పత్తి మోషే యొద్దకు తేబడింది. నేటి నాయకులకు మోషే యొక్క నాయకత్వ శైలి మంచి ఉదాహరణన ఇస్తుంది.

### "మోషే వారిని దీవించెను" - అన్ని ప్రక్కలా దీవెనలు (39:43)

"గనుక మోషే వారిని దీవించెను": ఈ వాక్కులతో 39వ అధ్యాయము ముగించబడింది. ప్రత్యక్షపు గుడారపు పని యావత్తు సంపూర్తి చేయబడెను. మిగిలి ఉన్నది ఏమనగా దానిని ఏర్పాటు చేసి ప్రతిష్ఠించుట. మోషే ఆ పనిని పరిశీలించి అంతా మంచిగా చేయబడుట చూచెను. దానిని చేసినవారిని దీవించుట ద్వారా అతడు తన యొక్క ఆమోదమును తెలిపెను. మోషే ప్రజలను దీవించుట అనునది మనకు కొన్ని ప్రాముఖ్యమైన విషయాలను గుర్తుచేస్తుంది. (1) దేవుడు ఆయన సృష్టిని దీవించుట (ఆది. 1:22, 28). ప్రత్యక్షపు గుడారపు నిర్మాణము అనునది ఒక రకమైన క్రొత్త సృష్టి వంటిది. (2) మనము ఇతరులను "దీవించవలెను" - ఏమనగా, వారు చేసిన మంచి కొరకు వారిని పొగడుట (1 థెస్స. 1:2, 3). (3) ఈ జీవితములో దీవించబడుటకు మనకు అవకాశము కలదు (మత్తయి 5:3-12; అపో. 20:35). (4) ఎప్పటికీ దీవించబడుదుము అను నిరీక్షణ మనకు కలదు (మత్తయి 25:34; ప్రకటన 14:13).

---

సూచనలు

[1]R. Alan Cole, *Exodus: An Introduction and Commentary*, Tyndale Old Testament Commentaries (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1973), 233. [2]John I. Durham, *Exodus*, Word Biblical Commentary, vol. 3 (Waco, Tex.: Word Books, 1987), 492. [3]Ibid, 388. [4]దేవుని యొక్క అసలు సూచనలు మరియు సారాంశాన్ని పోల్చుటకు ఇదే విధమైన చిత్ర పటము కొరకు, 31:7-11 పైనున్న వ్యాఖ్యలు చూడండి. [5]W. H. Gispen, *Exodus*, trans. Ed van der Maas, Bible Student's Commentary (Grand Rapids, Mich.: Zondervan, 1978), 330. [6]Peter Enns వంటి పలువురు వ్యాఖ్యాతలు ఈ అభిప్రాయాన్ని వ్యక్తీకరించారు, Peter Enns, *Exodus*, The NIV Application Commentary (Grand Rapids, Mich.: Zondervan, 2000), 550.